సంక్షిప్తంగా..

■ **పశువులకు టీకాలు..** జక్రాన్‌పల్లి, మార్చి 19: కేశ్‌పల్లి గ్రామంలో పశువులకు మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మరికొన్ని జీవాలకు నట్టల నివారణ మందు వేశామని డాక్టర్ శిరీష తెలిపారు.

■ **ఇన్విజిలేటర్ల తనిఖీ..** ధర్పల్లి, మార్చి 19 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎస్సెస్సీ పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్లను బందోబస్తు నిర్వహిస్తున్న ఏఎస్సై రాజేందర్ మంగళవారం తనిఖీ చేశారు. తమను తనిఖీ చేయడంపై ఇన్విజిలేటర్లు వాపోయారు. అనుమతి లేకుండా తనిఖీ చేయడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సీఎస్ శశికళ తెలిపారు.

■ **26 నుంచి బీపెడ్ సెమిస్టర్ పరీక్షలు..** డిచ్‌పల్లి, మార్చి 19 : టీయూ పరిధిలో బీపెడ్ మొదటి, 3వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఈ నెల 26నుంచి ప్రారంభించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారిణి ఆచార్య ఎం.అరుణ తెలిపారు. టైం టేబుల్ వివరాల కోసం www.telanganauniversity.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

■ **కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం..** డిచ్‌పల్లి, మార్చి 19 : రాష్ట్రంలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై కమ్మ సామాజిక ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గోపాలం విద్యాసాగర్ హర్షం వ్యక్తంచేశారు. ధర్మారం(బీ) గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సీట్లు కేటాయించి కమ్మ కులస్తులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో విండో చైర్మన్ రామకృష్ణ, నాయకులు నాయుడు ఆంజనేయులు, పున్నారావు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

■ **దరఖాస్తుల ఆహ్వానం..** డిచ్‌పల్లి, మార్చి 19 : రాబోయే విద్యా సంవత్సరానికి కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమన్వయాధికారిణి అలివేలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

■ **ఓటరు నమోదుపై అవగాహన..** మోస్రా (చందూర్), మార్చి 19 : మోస్రా తహసీల్ కార్యాలయంలో బీఎల్‌వోలకు మంగళవారం ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సాయిలు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరితో ఓటరుగా నమోదు చేయించాలన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

కార్మికుల హాజరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

■ **అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్**

వినాయక్‌నగర్, మార్చి 19: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను నిర్లక్ష్యం చేయొద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదేశించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది చిత్తుశుద్ధితో పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జోన్-1 పరిధిలోని నాందేవ్‌వాడ ప్రాంతంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆయన మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మికుల హాజరు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులతోపాటు మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

'పది' పరీక్షలకు 60 మంది గైర్హాజరు

ఖలీల్‌వాడి, మార్చి 19: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం నిర్వహించిన హిందీ పరీక్షకు మొత్తం 21,896 మంది విద్యార్థులకు 60 మంది గైర్హాజరైనట్లు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు.

నగరంలో ఇద్దరు బాలికల అదృశ్యం

వినాయక్‌నగర్, మార్చి 19: నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9, పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు అదృశ్యమైనట్లు మూడో టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు. దుబ్బ ప్రాంతంలో నివసించే ఇద్దరు బాలికలు రోజూ కలిసి స్కూల్‌కు వెళ్లేవారని, ఐదు రోజుల క్రితం ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదన్నారు. వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని గాలిస్తున్నట్లు చెప్పారు. బాలికల వద్ద ఉన్న సెల్‌ఫోన్ సిగ్నల్స్ ట్రేస్ చేస్తున్నామని తెలిపారు.

భీమ్‌గల్ ఆర్టీసీ డిపోకు మరిన్ని బస్సులు కేటాయించడంతోపాటు పూర్తిస్థాయి అధికారులను నియమించి, అభివృద్ధి చేయాలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.
-కంఠేశ్వర్, మార్చి 19

కంటి అద్దాల పంపిణీ

డిచ్‌పల్లి, మార్చి 19 : మండలంలోని ధర్మారం (బీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న 30 మంది విద్యార్థులకు సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. గోపాలం నర్సింహారావు-కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు విద్యాసాగర్‌రావు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సంస్థ బోర్డు డైరెక్టర్ రామకృష్ణారావు, రాజేంద్రకుమార్, విక్రమ్, శ్రీకాంత్, వినోద్, ప్రశాంత్, స్కూల్ ఇన్‌చార్జి సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

వినాయక్‌నగర్, మార్చి 19: బంగారం కోసం నగరంలోని దుబ్బ ప్రాంతానికి చెందిన వృద్ధురాలు గంగామణిపై ఆమె చిన్న కుమారుడు ప్రవీణ్ విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. బాధితురాలి మనుమడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు త్రీటౌన్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం

రుద్రూర్, మార్చి19: మండలకేంద్రంలోని విఠలేశ్వరాలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. వేడుకలు గురువారం వరకు కొనసాగుతాయని పూజారి రాము శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐడీ ఎస్పీ డాక్టర్ లావణ్య

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

డిచ్‌పల్లి, మార్చి 19 : టీయులో మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐడీ ఎస్పీ డాక్టర్ లావణ్య హాజరై మాట్లాడారు. సమాజంలో సాంకేతిక సమస్యలపై మహిళలు అవగాహన పెంచుకొని, వాటిని ఎదుర్కోవాలన్నారు. ప్రధానంగా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. దేశంలో మహిళలకు విశిష్టమైన గుర్తింపు ఉందని, అయినా అనేక ఆటుపోట్లు ఎదుర్కోవడం విచారకరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి, ప్రొఫెసర్ నసీం, ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్.హారతి ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మల్లారం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సెర్మనీ

గ్రాడ్యుయేషన్ సెర్మనీలో పాల్గొన్న విద్యార్థులు

సారంగాపూర్, మార్చి 19 : రూరల్ మండలంలోని మల్లారం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా దేశ్‌పాండే ఫౌండేషన్, కాకతీయ సాండ్ బాక్స్ ఐడీహెచ్ మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లిష్‌లో టీచింగ్, లెర్నింగ్ మెథడ్స్‌పై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ట్రైనర్ శ్రీలేఖ, ఇంగ్లిష్ టీచర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఇందల్వాయి, మార్చి 19 : మండలంలోని సిర్నాపల్లి పంచాయతీ పరిధిలోని రాంసాగర్ తండాకు చెందిన దివ్యాంగుడు లాలూ (40) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. కూలి పని చేసుకుంటూ జీవించే ఆయనకు ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఇద్దరు కూతుళ్ల పెండ్లి చేయగా, అప్పుల బాధ ఎక్కువ కావడంతో మంగళవారం తెల్లవారుజామున ఉరేసుకున్నాడని వివరించారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

ఖలీల్‌వాడి, మార్చి 19 : నగరంలోని కంఠేశ్వర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తోట రాజశేఖర్ తెలిపారు. కంఠేశ్వర్ బైపాస్, కంఠేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రుద్రూర్ ఎస్సైకి సన్మానం

రుద్రూర్, మార్చి19 : రుద్రూర్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అప్పారావును బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సన్మానించారు. జడ్పీటీసీ గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, పత్తి రాము, సంగయ్య, అక్కపల్లి నాగేందర్, రమేశ్ పాల్గొన్నారు.

రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

ముప్కాల్, మార్చి 19: మండల కేంద్రంలోని రైతువేదిక నుంచి స్థానిక రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కవిత, భీంగల్ ఏడీఏ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారులు రాజ్‌కుమార్, మహేందర్ రెడ్డి, మాలిక్, లావణ్య, ఏఈవోలు నిశీకాంత్, అరుణ, రైతులు పాల్గొన్నారు.

కరిక్యులమ్ క్యాలెండర్ల పంపిణీ

ఖలీల్‌వాడి, మార్చి 19: తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ మీడియం ట్రైనీ టీచర్లకు కరిక్యులమ్‌తో కూడిన పీఐఈటీ క్యాలెండర్లను డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఇందులో రెండేండ్ల కోర్సు లక్ష్యాలు, అకాడమిక్ ప్రణాళిక కమిటీలు, ఛాత్రోపాధ్యాయుల వివరాలు, నియమ నిబంధనలు, సిలబస్, మార్కులు, అసైన్‌మెంట్ ప్రాజెక్టులు, వివిధ అంశాలకు సంబంధించిన రిఫెరెన్స్‌ను పొందుపర్చారు. డైట్ క్యాలెండర్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'చంద్రగ్రహణ ప్రభావం ఉండదు'

సుభాష్‌నగర్, మార్చి 19: పెనుంబ్రల్ పేరుతో ఈ నెల 25న ఏర్పడే చంద్రగ్రహణం భారత కాలమానం ప్రకారం ఉదయం 10.20కి ప్రారంభమై మధ్యాహ్నం 3.20 గంటలకు ముగుస్తుందని ప్రముఖ పంచాంగ కర్త ప్రకాశ్‌శర్మ తెలిపారు. చంద్రగ్రహణ ప్రభావం మనదేశంపై ఉండదని పేర్కొన్నారు. గ్రహణదోషాలకు సంబంధించిన పూజలు, ఆలయాల మూసివేత ఉండవని, గర్భిణులు సైతం ఆందోళన చెందొద్దని సూచించారు.

గ్రామాల్లో సమస్యలు రాకుండా చూడాలి: డీపీవో

దుబ్బాకలో వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న డీపీవో తరుణ్

ధర్పల్లి, మార్చి 19: మండలంలోని దుబ్బాక, ధర్పల్లి గ్రామాల్లో డీపీవో తరుణ్ మంగళవారం పర్యటించారు. దుబ్బాకలో వైకుంఠధామం, ధర్పల్లిలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. పన్నుల వివరాలను తెలుసుకొని, వందశాతం వసూలు చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రాజేశ్, జీపీ కార్యదర్శులు సైఫుద్దీన్, రాజ్‌కుమార్ ఉన్నారు.

పశువులకు టీకాలు

నందిపేట్, మార్చి 19: మండలంలోని షాపూర్ గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టినట్లు సహాయ సంచాలకుడు డాక్టర్ బాలిక్ అహ్మద్, వ్యాధి నిర్ధారణ సహాయ సంచాలకుడు డాక్టర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా 295 పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్యసిబ్బంది సరళారాణి, విజయ, స్వప్న, శ్యామల, సత్యం, విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్రాద్‌లో..

మాక్లూర్,మార్చి 19: మండలంలోని అమ్రాద్ గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమామహేశ్వర్ పశువులకు టీకాలు వేశారు. రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. మొత్తం 577 పశువులకు పశువైద్య సిబ్బంది టీకాలను వేశారు.

బాన్సువాడ శాఖ

సవరణ

తేది: 12-03-2024న ఈ వార్తా పత్రిక నిజామాబాద్ ఎడిషన్‌లో ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటనలో **రూ.గ్రహీత : లక్ష్మీ బ్యాటరీస్ & ఇన్వర్టర్**కు సంబంధించి రిజర్వు ధర: రూ. 31,00,000/-కు బదులుగా **రూ. 15,30,000/-**గా మరియు బయానా డిపాజిట్: రూ. 3,10,000/-కు బదులుగా **రూ. 1,53,000/-**గా చదువుకోగలరు. మిగిలిన ప్రకటనలో ఎటువంటి మార్పు లేదు.

PUBLIC NOTICE

It is hereby informed to public in general that my clients,1)Smt.Karning Shamala W/o.Venkatesh, H.No.5-6-275, Saraswathi Nagar, Nizamabad & 2) Lingari Rajeshwer S/o. Lingari Lingaiah, H.no.4-41, Naleshwar, Navipet have entered into agreement of sale regarding 2 open plots with Manyam Venkateshwara Rao S/o Surya Rao, Govt Emp. H.No.3-73/1, Mokanpally (V), Navipet (M), Nizamabad, owner of Plot No's: 19 & 20, Sy.No.268, Extent:208.88 Sq.Yds respectively, in ward No:1, Block No.12, Nizamabad Shivar, vide sale Deed Doc.No.12155/2013, Dt: 20.11.2013, for purchase and has given considerable earnest money amount as sale consideration. Therefore, regarding this sale agreement if any person (s) has claim, right, interest or title over the suit scheduled property may raise objections if any within 15 days of publication of this advertisement and contact us along with all valid documental proofs else, deemed and determined that Manyam Venkateshwara Rao is the lawfull owner. After 15 days my client will proceed with registration and no claims will be entertained thereafter.

Sd/- K.S.K.MOORTHY, K.N.SHASTRY,
Advocate's, Bank Colony, Nizamabad
Cell: 90304 01114.

కమనీయం.. వేంకటేశ్వరుడి కల్యాణం

శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

బాల్కొండ, మార్చి 19 : మండలంలోని వన్నెల్(బీ) గ్రామంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉదయం ఉత్సవ మూర్తులకు అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, పూజలు చేపట్టారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవేంకటేశుని కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం రథోత్సవం, ఉత్సవ మూర్తులకు ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో పలు దుకాణాలు వెలిశాయి.

మహాదేవ స్వామి ఆలయంలో భక్తుల సందడి

హాసాకొత్తూర్‌లో మహాదేవ స్వామి జాతర

కమ్మర్‌పల్లి, మార్చి 19 : మండలంలోని హాసాకొత్తూర్‌లో మంగళవారం అన్నపూర్ణ సమేత మహాదేవ స్వామి జాతర ఘనంగా జరిగింది.జాతరలో గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

క్షేత్రస్థాయి పర్యటన

మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మంగళవారం సందర్శించారు. శిక్షణలో భాగంగా వన్యప్రాణుల సంరక్షణ, వన్యప్రాణులు, అటవీ చట్టం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ రామకృష్ణ, ఆర్మూర్ ఎఫ్ఆర్వో శ్రీనివాస్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నందిపేట్ సుధాకర్ పాల్గొన్నారు.

-నందిపేట్, మార్చి 19

బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత

బోధన్, మార్చి 19: బాలికల లింగ నిష్పత్తి పెంచేందుకు, బాల్య వివాహాలు అరికట్టే విషయంలో విద్యార్థులు గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ సమన్వయకర్త స్వప్న సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'బేటీ బచావో- బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. బోధన్ ఐసీడీఎస్ సీడీపీవో జానకమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికా రాథోడ్, ఎన్ఎఫ్ఎల్ పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, మార్చి 18: పట్టణ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీడీపీవో జ్యోతి మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు పోషకాలతో కూడిన వంటలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధి కార్డులను చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు తారా, ప్రవంతి, సరిత, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో..

ముప్కాల్, మార్చి 19: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు ఏసీడీపీవో జ్యోతి పోషకాహారంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు అమీనా బేగం, వాణీ, వరలక్ష్మి, విజయ, గంగాజమున తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడి

మాక్లూర్ మండలం కొత్తపల్లిలో బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

మాక్లూర్, మార్చి19: మండలంలోని కొత్తపల్లి, గుత్ప గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడి చేశారు. కొత్తపల్లిలో సుమారు 123 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.30, 210 ఉంటుందని పోలీసులు తెలిపారు. గుత్ప గ్రామం లో రూ.11,500 విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బాటిళ్లతోపాటు నిర్వాహకులను మాక్లూర్ ఎస్సై సుధీర్‌రావుకు అప్పగించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య, సిబ్బంది లక్ష్మన్న, సుదర్శన్, రాములు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రెంజల్, నవీపేట్ మండలాల్లో..

రెంజల్, మార్చి 19 : రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బెల్ట్ షాప్‌పై దాడి చేసినట్లు స్థానిక ఎస్సై సాయన్న మంగళవారం తెలిపారు. 90 ఎంఎల్ 14 బాటిళ్లు, 11 బీర్లను మొత్తం 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకుడు గాండ్ల కృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నవీపేట, మార్చి 19: మండలంలోని పోతంగల్ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపుపై సోమ వారం అర్ధరాత్రి స్థానిక ఎస్సై యాదగిరిగౌడ్ తన సిబ్బందితో కలి సి దాడి చేశారు. బెల్టు షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 30 విస్కీ బాటిళ్లు, ఆరు బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిర్వాహకుడు అనిల్‌కుమార్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సంక్షిప్తంగా..

- **ఎక్సెలెంట్ అవార్డు ప్రదానం:** ఆర్మూర్‌టౌన్, మార్చి18: పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సెలెంట్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ బస్వారెడ్డి హాజరై పోలీసు స్వామితోపాటు పలువురికి అవార్డును అందజేశారు.
- **ఎన్నికలపై అవగాహన:** ఆర్మూర్‌టౌన్, మార్చి18: మండలంలోని పిప్రి గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ అనిత పవార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంతోపాటు గ్రామం లో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో శ్రమదానం చేశారు.
- **కుక్కల దాడిలో కోళ్లు మృతి:** ఆర్మూర్‌టౌన్, మార్చి19: పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న ఓ ఇంట్లో వీధి కుక్కలు చొరబడి కోళ్లతోపాటు పెంపుడు కుక్కపై దాడిచేశాయి. దాడిలో పది కోళ్లు, పెంపుడు కుక్క మృతి చెందాయి. దీంతో బాధితుడు కుక్కల బెడదను నివారించాలని మున్సిపల్ కమిషనర్ రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశాడు.
- **అంత్యక్రియలకు ఆర్థిక సాయం:** బోధన్ రూరల్, మార్చి 19: బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందిన బాబయ్య, పోచమ్మ దంపతులు ఆర్థిక ఇబ్బందులు తాళలేక మూడు రోజుల క్రితం నిజామాబాద్ శివారులోని కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారి దూరపు బంధువులు అంత్యక్రియలను అమ్దాపూర్ గ్రామంలో నిర్వహించగా..బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు.
- **వంద శాతం పన్ను వసూలు:** ఏర్గట్ల, మార్చి 19: మండలంలోని నాగేంద్రనగర్ గ్రామంలో ఇంటి, కుళాయి పన్నులు వంద శాతం వసూలైనట్లు ఎంపీవో శివచరణ్ మంగళవారం తెలిపారు. మొత్తం రూ. 2.10 లక్షల బకాయిలు ఉండగా గ్రామస్తుల సహకారంతో వసూలైనట్లు పేర్కొన్నారు.
- **నవీపేట మేకల సంత వేలం మళ్లీ వాయిదా:** నవీపేట, మార్చి 19: నవీపేట పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మేకలు, వార సంత, సులభ్ కాంప్లెక్స్‌కు వేలం మూడోసారీ మళ్లీ వాయిదా పడింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నాగనాథ్ మాట్లాడుతూ గతేడాదితో పోల్చితే సంతకు ఆశించిన మేర ప్రైజ్ రాకపోవడంతో వాయిదా వేశామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
- **భీమ్‌గల్‌లో తైబజార్ వేలం..:** భీమ్‌గల్, మార్చి 19 : భీమ్‌గల్ మున్సిపల్‌లో 2024 సంవత్సరానికి మంగళవారం తైబజార్ వేలం వేయగా ఒక్కరు మాత్రమే పాల్గొనడంతో వేలాన్ని వాయిదా వేసి నట్లు కమిషనర్ తెలిపారు. ఈ నెల 22 మళ్లీ వేలం ని